# పెన్ పవర్

ప్రజాగళానికి అక్షర రూపం

తెలుగు దిన పత్రిక

## తూర్పుగోదావరి

శనివారం | 14 ఏప్రిల్ 2018 | పేజీలు 8


# ఎంసెట్ నగారా

- 22 నుంచి 25 వరకు ఆన్‌లైన్ పద్ధతిలో పరీక్షలు
- 2,74,756 లక్షల మంది నమోదు
- రూ. 10వేలు అపరాధ రుసుముతో 21 వరకు గడువు


ప్రొ.ఎస్.రామకృష్ణారావు,


ప్రొ.సిహెచ్. సాయిబాబు

కాకినాడ రూరల్, పెన్‌పవర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్ మీడియట్ 2వ సంవత్సరం పరీక్షా ఫలితాలను విడుదల చేయడం, ఎంసెట్ నిర్వాహణకు మార్గం సుగమమైంది. కొన్ని ప్రాంతాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలను నేడు విడుదల చేయడంతో ఎంసెట్ నగారాను మోగిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎంసెట్-2018 ఛైర్మన్, జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.రామకృష్ణారావు, ఏపి ఎంసెట్-2018 కన్వీనర్, జెఎన్‌టియుకె ఆర్&డి డైరెక్టర్ ప్రొ.సిహెచ్. సాయిబాబు లు వివరాలు వెల్లడించారు. వరుసగా నాల్గవ సారి ఎంసెట్ నిర్వాహణా బాధ్యతుల జెఎన్‌టియుకె కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ పరీక్షా పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహించడం ఇది రెండవ సారి. ఏపి ఎంసెట్-2018కు సంబం ధించి ఇంజనీరింగ్ పరీక్షను ఏప్రిల్ ■ 8 గతా 2లో

## ఎంసెట్ నగారా

(మొదటిపేజీ తరువాయి)

22 నుండి 24వ తేదీ వరకు, అగ్రికల్చర్ & మెడికల్ పరీక్షను ఏప్రియల్ 25వ తేదీ ఉదయం 10గం॥ల నుండి 1గం॥ వరకు మరియు మధ్యాహ్నం 2.30గం॥ల నుండి 5.30 గం॥ల వరకు నిర్వహిస్తామన్నారు. ఇప్పటివరకు ఇంజనీరింగ్ విభాగంలో 1,98,112 మంది, అగ్రికల్చర్ & మెడికల్ విభాగంలో 75,550 మంది, రెండు విభాగాలకు 1094మంది, మొత్తంగా 2,74,756 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రొ.ఎస్.రామకృష్ణారావు, ప్రొ.సిహెచ్. సాయిబాబులు తెలిపారు. ఏప్రియల్ 16వ తేదీ వరకు అపరాధ రుసుం రూ.5000/-, ఏప్రియల్ 21వ తేదీ వరకు రూ.10000/- అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

హాల్‌టిక్కెట్‌లను ఈనెల 18వ తేదీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని, ఆన్‌లైన్ దరఖాస్తులో విద్యార్థి ఎంపిక చేసుకున్న మూడు రీజనల్ సెంటర్లలో ఒక రీజనల్ సెంటర్‌లోని పరీక్షా కేంద్రాన్ని దాదాపుగా అందరికీ కేటాయించడం జరిగిందని, అతి కొద్ది మందికి మాత్రం వారు ఎంపిక చేసుకున్న రీజనల్ సెంటర్లకు బదులుగా విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా సమీపంలోగల రీజనల్ సెంటర్‌లో పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఎంసెట్ ఫలితాలకు సంబంధించి ఎంసెట్ మార్కుల నుండి 75శాతం వెయిటేజీ, ఇంటర్ మార్కుల నుండి 25శాతం వెయిటేజీ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంటర్ వెయిటేజీకి సంబంధించి ఇంటర్ మార్కులను ఇంటర్మీడియట్ బోర్డు నుండి తీసుకోవడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థులు కాకుండా ఇతర బోర్డుల విద్యార్థులు సుమారుగా 11వేల మంది ఉన్నారని, వీరికి హాల్‌టికెట్‌తో పాటు డిక్లరేషన్ ఫారంను కూడా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈనెల 27వ తేదీ లోగా వీరు డిక్లరేషన్ ఫారంతో పాటు ఇంటర్ మార్కుల జాబితాను ఎంసెట్ కార్యాలయానికి పోస్టు ద్వారా గాని, ఎంసెట్ మెయిల్ ఐడి ద్వారా గాని పంపించాలని కన్వీనర్ సూచించారు.